సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

- పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
- కిత్తాబులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


నడిచి వెళ్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి


సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

కొయ్యూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు లబ్ధి పొంది, ఆర్థికంగా అభివృద్ధి చెందారని పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. వెలగలపాలెం సచివాలయం పరిధిలో కిత్తాబులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండలపై దూరంగా ఉన్న ఆ గ్రామానికి వెళ్లేందుకు ఎమ్మెల్యే సాహసమే చేశారు. కాలినకడన వెళ్లి, కొండలు ఎక్కి వెళ్లి, 60 గడపలను సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వాలు పేదలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని చెప్పారు. పేదల బతుకులు మరింత బాగు పడాలంటే సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇరువాడ రత్నకుమారి, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ జె.రాజులమ్మ, ఎంపీటీసీ లోకుల సోమా గాంధీ, సచివాలయ మండల కన్వీనర్ బండి సుధాకర్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, ప్రచార కమిటీ అధ్యక్షుడు దోని బాబ్జీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అపన గజ్జయ్యదొర, పెదమాకవరం ఎంపీటీసీ మల్లేశ్వరి, సర్పంచ్‌లు రాజేశ్వరి, పొట్టిక శ్రీను, కోడా రాజుబాబు, మండల మహిళా అధ్యక్షురాలు సావిత్రి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, నాయకులు ఇరువాడ సత్యనారాయణ, తిరుపతి, పాటి శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ గాడి అచ్చిరాజు, రామారావు, నానాజీ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష


లబ్ధిదారులకు జగనన్న సురక్ష కిట్లు అందజేస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందని వైస్ ఎంపీపీ కిల్లో రామన్న తెలిపారు. లోతేరు పంచాయతీ కేంద్రంలో మంగ్లవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 272 మందికి వైద్య నిపుణులు వైద్యసేవలందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు రాములమ్మ, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి హస్తినకుమార్(శ్రీను), వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ వైద్యాధికారులు కమలకుమారి, కృష్ణారావు, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీరం, నొబో, సోమేష్, రామూర్తి, నర్సింగ్, రఘునాథ్,రామరావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

రంపచోడవరం : రాష్ట్ర సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను మంగళవారం రంపచోడవరం, చింతూరు డివిజన్‌లకు చెందిన పాత్రికేయులు రామచంద్రపురంలోని ఆయన స్వగృహంలో కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా తీసుకున్న నిర్ణయానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. శాలువా కప్పి మంత్రిని సత్కరించారు.

9,10 తేదీల్లో గడప గడపకు..

చింతపల్లిరూరల్: కుడుముసారి సచివాలయం పరిధిలో 9,10 తేదీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోరిరవి మంగళవారంతెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొనున్నట్టు పేర్కొన్నారు. సర్పంచ్‌లు,పార్టీ నాయకులు,మండల స్థాయి అధికారులు హాజరుకాలని కోరారు.

గిరిజనులపై పెట్టిన కేసు వెనక్కితీసుకోవాలి


మాట్లాడుతున్న గిరిజన సంఘం నేత బుజ్జిబాబు

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ బంగ్లవలస గ్రామానికి చెందిన గిరిజనులపై గిరిజనేతరుడైన కార్తిక రాజాకిరణ్ పెట్టిన కేసు వెనక్కితీసుకోవాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బతుకు తెరువు కోసం బంగ్లవలసకు వచ్చి నివాసం ఉంటున్న కార్తిక రాజాకిరణ్ గ్రామ కంఠం భూమి తనదని పేర్కొంటూ స్థానిక గిరిజనులపై తప్పుడు కేసు పెట్టాడని తెలిపారు. తాత్తముత్తాల కాలం నుంచి స్థానిక గిరిజనులైన కొర్రా శంకర్‌రావు, చిట్టిబాబు, పాంగి రాజారావు, అంజిరావు, సింహాచలం, రామరావు, అమర్‌సాయి, బొంజోలు అక్కడ నివాసం ఉంటున్నారన్నారని తెలిపారు. వీరికి చెందాల్సిన గ్రామ కంఠం భూమిని కాజేసేందుకు అక్రమ కేసులు పెట్టి కార్తిక రాజాకిరణ్ వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఎస్టీ నూకదొర పేరుతో తప్పుడు కులధ్రువీకరణ పొందాడని ఆరోపించారు. రాజాకిరణ పొందిన కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చిన్నబాబు,నర్సయ్య,జోషి,రామరావుపాల్గొన్నారు.

ఉపాధ్యాయిని కృష్ణకుమారికి సన్మానం


కృష్ణకుమారిని సన్మానిస్తున్న గిరి జాగృతి అధ్యక్షుడు సింహాచలం

దుంబ్రిగూడ: జాతీయ నేర నిరోధక సంఘం పేరుతో ప్రజలకు సేవ చేస్తున్న ఉపాధ్యాయిని కృష్ణకుమారి సేవలు ఆదర్శనీయమని గిరి జాగృతి అధ్యక్షుడు మోరి సింహాచలం తెలిపారు. దుంబ్రిగుడ గ్రామానికి చెందిన ఆమెను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో ఆమెకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌సుందర్, మోరి నూకరాజు, చందు, సుజాత, నూకరత్నం, పద్మ, చంద్రికమాణిక్యం, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారి సుజికి ఘన సన్మానం


డాక్టర్ సుజిని సత్కరిస్తున్న ఎంపీపీ గోము వెంకటలక్ష్మి , ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పీహెచ్‌సీలో మూడు సంవత్సరాల పాటు సేవలందించిన మెడికల్ ఆఫీసర్ సేవా సుజిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉన్నత చదువుల కోసం సెలవుపై వెళుతున్న ఆమెను అభినందిస్తూ స్థానిక ఎంపీపీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గోము వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ సత్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, కోఆప్షన్ మెంబర్ అడపా కామేష్, నాయకులు శింగిరెడ్డి రవి,మెడికల్ ఆఫీసర్ యామిని ప్రియదర్శిని, డాక్టర్ ఉషశ్రీ,డాక్టర్‌సుష్మ, అడిషనల్ ఎస్ఐ ఎం.ఎస్.ఎన్.రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యాపారులకు లైసెన్సులు తప్పనిసరి


మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్

ముంచంగిపుట్టు: వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన వస్తువులు, పాలిథిన్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల ఎదుట చెత్త ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్‌చంద్ర, వర్తక సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్,కార్యదర్శి పూర్ణరావు, ఈవో పీఆర్‌డీ చిన్నన్న, పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌డబ్ల్యూలను ఆశా కార్యకర్తలుగా మార్పు చేయాలి


కిలగాడ వైద్యాధికారి రమేష్‌కు వినతి పత్రం అందిస్తున్న సీఐటీయూ నేతలు

ముంచంగిపుట్టు: ఆస్పత్రుల పరిధిలో పనిచేస్తున్న సీహెచ్‌డబ్ల్యూలను ఆశా కార్యకర్తలుగా మార్పు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కె.శంకరరావు డిమాండ్ చేశారు. మండలంలో గల కిలగాడ, లబ్బూరు పీహెచ్‌సీల వైద్యాధికారులు రమేష్, శ్యాంప్రసాద్‌లను మంగళవారం సీఐటీయూ నేతలు, సీహెచ్‌డబ్ల్యూలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలతో సమానంగా గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న సీహెచ్‌డబ్ల్యూలను ఆశాలుగా మార్పు చేయాలని, 10వేలు వేతనం అందించాలని కోరారు. గిరిజన సంఘం మండల నేత ఎం.ఎం.శ్రీను పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల హక్కుల సాధనకు యూటీఎఫ్ కృషి


మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రభాకరవర్మ

గంగవరం: ఉపాధ్యాయుల హక్కులను సాధించేందుకు ఉద్యమాలు, పోరాటాల ద్వారా యూటీఎఫ్ కృషి చేసిందని యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రభాకరవర్మ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిల్ పరిశీలకులు, జిల్లా కోశాధికారి కె.కృష్ణ మాట్లాడుతూ గంగవరం మండల శాఖకు సంఘ భవన నిర్మాణానికి స్థల సేకరణకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కె.రఘుబాబు దొర అధ్యక్షోపన్యాసం చేయగా, చవలం రాంబాబు దొర కార్యదర్శి నివేదిక సమర్పించారు. మహిళా అధ్యక్షులు రుక్మిణీ దేవి, కార్యదర్శి పి.సత్యనారాయణ, ఐక్యఉపాధ్యాయ పత్రికా కార్యదర్శి లోతా రామచంద్రారెడ్డి, మండల కోశాధికారి ఆర్ సత్య కన్నా రెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు ఎమ్మెస్ సాయిబాబా, అల్లూరి జిల్లా కార్యదర్శి కె.అదిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సూరిబాబు, రంపచోడవరం యూటీఎఫ్ అధ్యక్షుడు సనాతన బాబు , జిల్లా కౌన్సిల్స్ మడకం వెంకన్న దొర, సీహెచ్ వెంకటేశ్వరరావు, సిహెచ్ రామకృష్ణారెడ్డి జగ్గారెడ్డి పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం


ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న రైతులు, సర్పంచ్ పుష్పలత

చింతపల్లిరూరల్: రైతులకు అన్ని విధాలుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. రైతు భరోసా నిధులను శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమచేశారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని మండలంలోని చౌడుపల్లి రైతుభరోసా కేంద్రంలో మంగళవారం రైతులతో కలసి సర్పంచ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడి వారికి భరోసా కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.. రాజమహేంద్రవరంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చినట్టు ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్‌కేఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో రంపచోడవరం డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థులు జంతుశాస్త్రంలో పలు అంశాలపైపవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈఅంశంలో ఎం.ఏడుకొండలు, ఎస్.నాగలక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను,జంతుశాస్త్ర అధ్యాపకు డు ప్రభాకర్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డి.రవికుమార్ అభినందించారు.

మండల అభివృద్ధికి సమన్వయంతో కృషి

గంగవరం మండల సమావేశంలో ఎంపీపీ కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి

గంగవరం: మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు సమన్వయం కృషి చేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.1.12 కోట్లతో ఏడు సచివాలయాల పరిధిలో 27 పనులు నిర్వహించినట్టు చెప్పారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. అనంతరం ఎంపీపీ కృష్ణారెడ్డి శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలంలో రీసర్వే 60శాతం పూర్తి చేసినట్టు చెప్పారు. 60 గ్రామాలకు గాను 38 గ్రామాల్లో రీసర్వే పూర్తి అయిందన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి, వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. వైస్ ఎంపీపీ గంగాదేవి, స్థానిక సర్పంచ్ అక్కమ్మ మాట్లాడుతూ మండల కేంద్రమైన గంగవరంలో తాగునీటి, విద్యుత్ తదితర సమస్యలు పరిష్కారానికి ఎంపీపీ, జెడ్పీటీసీలు చొరవ చూపాలని కోరారు. వ్యవసాయశాఖ ఏవో విశ్వనాథ్ మాట్లాడుతూ 3,170 ఎకరాల పంట నమోదు నిర్వహించి, ఈకేవైసీ చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనగోలు కేంద్రాలు పెంచాలని మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్ కోరారు. ఎమ్మెల్యే నిధులు రూ.1.20 కోట్లతో 18 పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపినట్టు మండల పరిషత్ జేఈ వెంకటరమణ తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సాయి రతన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో గంగవరం , పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సుమారు మూడువేల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. వెలుగు ఏపీఎం జేమ్స్, ఎంఈవో-2 మల్లేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్.లక్ష్మి తదితరులు ప్రగతిని వివరించారు. వైస్‌ఎంపీపీ రామతులసి, కె.గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు పద్మావతి, వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, ఆదినారాయణ, సర్పంచ్‌లు, కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యమైన 12 శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం పట్ల జెడ్పీటీసీ బేబీరత్నం , కోఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారులు సమావేశానికి రాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని, గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో బి.శ్రీనివాసులు స్పందిస్తూ అన్ని శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని, హాజరు కాని అధికారులపై తగిన చర్యలకు కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు.

పవనగిరిలో సత్య దీక్షల మాలధారణ


సత్య దీక్షకు అవసరమైన వస్త్రాలను అందిస్తున్న తణుకు వెంకట రామయ్య

అడ్డతీగల: స్థానిక పవనగిరి క్షేత్రం వేదికగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సత్య దీక్షల మాలధారణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య, విజయలక్ష్మి దంపతులు సత్య దీక్షలు తీసుకున్న వారికి మాలధారణ చేశారు. పవనగిరి దేవాలయాల సముదాయంలో వివిధ దేవీదేవతల ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం సత్యనారాయణ స్వామి వారికి పూజాధికాలు నిర్వహించారు. అనంతరం ఎటపాక, చిన్న శంకర్లపూడి, పెద్ద శంకర్లపూడి, గొంటువానిపాలెం, కుమ్మూరు, కణతలబంద, చీడిపాలెం ప్రాంతాలకు చెందిన 247 మందికి మాలధారణ చేశారు. వీరంతా 27 రోజుల పాటు నియమనిష్ఠలతో సత్య దీక్షను ఆచరించి, అనంతరం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి ఇరుముడులతో వెళ్లి దీక్ష విరమణ చేస్తారని పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకట రామయ్య తెలిపారు. మాలధారణ అనంతరం సత్యనారాయణ స్వామి వారి దివ్య చరిత్రను వివరించి సత్య దీక్షలో అనుసరించవలసిన నియమాలను వివరించారు. 9 , 18 రోజులు దీక్ష తీసుకునే వారికి సైతం దీక్ష వస్త్రాలను అందించామన్నారు.

పెట్రోల్ నాణ్యతపై అవగాహన


వినియోగదారులకు పెట్రోల్ నాణ్యతపై అవగాహన కల్పిస్తున్న చింతపల్లి డివిజనల్ మేనేజర్ దేవరాజు

చింతపల్లిరూరల్: పెట్రోల్ నాణ్యతపై వినియోగదారులకు తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలని గిరిజన సహకార సంస్థ చింతపల్లి డివిజనల్ మేనేజర్ పి.దేవరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక జీసీసీ పెట్రోల్ బంక్‌ను సందర్శించి, వినియోగదారులకు పెట్రోల్ నాణ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గిరిజన సహకార సంస్థ పెట్రోలు బంక్‌ల ద్వారా విక్రయిస్తున్న పెట్రోల్లో నాణ్యత లేదని పలువురు వినియోగదారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు ఆయన వినియోగదారుల సమక్షంలో డెన్సిటీ, ఫిల్టర్‌పేపర్, వాటర్ పరీక్షలు నిర్వహించి నాణ్యతను నిరూపించారు. ప్రజలకు కచ్చితమైన ధరల్లో నాణ్యమైన పెట్రోల్ అందించడమే జీసీసీ ముఖ్య ఉద్దేశమని దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డీఎం కార్యాలయ అకౌంటెంట్ బిఏ రాజు,పెట్రోల్ బంక్ ఇన్‌చార్జి రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు


మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: మహిళా పోలీసులు, సంక్షేమ సహాయకులు విధిగా ప్రతి రోజూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశించారు. తన కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీదేవి, ఈవోఆర్‌డీ పాపారావుతో కలిసి మంగళవారం మహిళా పోలీసులు, సంక్షేమ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించాలని సూచించారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్

ముంచంగిపుట్టు: ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీనేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 9వ తేదీ నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యా దీవెన తదితర పథకాలపై పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివరించాలని, స్థానిక నాయకులతో కలిసి సర్పంచులు,ఎంపీటీసీలు ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పౌష్టికాహారంపై అవగాహన


ఆస్పత్రిలో రోగులకు అవగాహన కల్పిస్తున్న లాయర్లు

అరకులోయటౌన్: ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మంగళవారం రోగులకు పౌష్టికాహారంపై స్థానిక న్యాయవాదులు అవగాహన కల్పించారు. శిశు సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రికి వెళ్లి గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. న్యాయవాదులు మురళీ మోహన్, బూర్జ సింహాచలం, ప్రభాకర్, రత్నరాజు, వైద్యులు కృష్ణారావు, అప్పారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతు పీఏసీఎస్‌లో సభ్యత్వం పొందాలి


మాట్లాడుతున్న సూరిబాబు

కొయ్యూరు: పట్టా కలిగిన ప్రతి రైతు విధిగా సహకార పరపతి సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని స్థానిక పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి సుమర్ల సూరిబాబు తెలిపారు. సభ్యత్వం తీసుకుంటే రుణాలు పొందేందుకు అర్హులవుతారని చెప్పారు. డౌనూరు పంచాయతీ గుమ్మనివానిపాలెంలో సర్పంచ్ పొట్టిక భవానీ అధ్యక్షతన మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.లక్ష లోపు రుణాలకు ఎలాంటి వడ్డీ ఉండదని, బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. బూత్ కమిటీ కన్వీనర్ పొట్టిక పోతురాజు, సిబ్బంది రాము,సత్యనందం పాల్గొన్నారు.

గన్నెల సేకరణలో గిరి మహిళలు


ముంచంగిపుట్టులో గన్నెలు సేకరించి తీసుకు వెళ్తున్న గిరిజన మహిళలు

ముంచంగిపుట్టు: మండలంలో గిరిజన మహిళలు గన్నెల సేకరణలో బిజీబిజీగా ఉన్నారు. గన్నెలతో తయారు చేసిన చీపుళ్లను ఇల్లు శుభ్రం చేయడానికి వినియోగిస్తారు. గన్నెలను సేకరించి ఎండ పెట్టి, ఆకులు, పువ్వులు రాలిన అనంతరం కట్టలుగా కట్టి చీపురుగా తయారు చేసి, ఇంటిని శుభ్రం చేయడానికి వినియోగిస్తారు. ఇందుకోసం గత రెండు నెలల నుంచి గిరిజన మహిళలు కొండ,అటవీ ప్రాంతాలకు వెళ్లి గన్నెల సేకరించడంలో నిమగ్నమయ్యారు.

నేడు కిల్లంకోట పంచాయతీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన

జి.మాడుగుల: కిల్లంకోట పంచాయతీలోని చిలకపనస, కిల్లంకోట, కె.బందవీధి, కోడిమామిడి, కురిడేలు గ్రామాల్లో బుధవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎన్.మత్స్యకొండంనాయుడు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర తెలిపారు. మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొనాలని వారు కోరారు.

ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన


ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఏపీవో లక్ష్మీనారాయణమూర్తి

చింతపల్లిరూరల్: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను స్థానిక ఏపీవో లక్ష్మీనారాయణ మూర్తి మంగళవారం పరిశీలించారు. మండలంలో కొమ్మంగి పంచాయతీ రవిరింతాడ గ్రామంలో ల్యాండ్ లెవిలింగ్ పనుల మస్టర్లను ఆయన తనిఖీ చేశారు. ఎంత మంది కూలీలు వచ్చారు, ఎంత మందికి మస్టర్ల వేశారో తనిఖీ చేసిన ఆయన ఎప్పటికప్పుడు డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు.